# ఇంటింటికీ రామునోరి అక్షింతలు

## ప్రారంభమైన ప్రక్రియ

## ఇంచార్జులకు అందజేత



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అయోధ్య రాముని పవిత్రమైన అక్షింతల వితరణ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. నగరంలోని 42 వ డివిజన్ రంగసాయిపేటకు శనివారం అక్షింతలు చేరుకోగా రంగసాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గ్రామ పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రమ నగర్, నాయుడు పెట్రోల్ బంక్, రామగోపాలపురం, నక్కలపెల్లి, రంగసాయిపేట తదితర ప్రాంతాల్లో వీటిని ఇంటిటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. గ్రూపుల వారీగా విడిపోయిన పలు బృందాలు అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గడపకు అక్షింతలు చేరుకోవడంతో గృహ యజమానులు మంగళ హారతులతో స్వాగతం పలికారు. బొట్టు పెట్టి పవిత్రమైన అక్షింతలను స్వీకరించారు. అనంతరం ప్రతి ఇంట జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ లోని శ్రీరామ మహిళ భక్తులు మండల మొగిలి, శ్రీధరాచార్యులు, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, కర్ని రవీందర్, ఎర్ర సాంబయ్య, మండల నరసింహా రాములు, ఎర్ర రాములు, పసుపులేటి రేణుక, ఆకుల మంజుల, గుండు రమాదేవి, బత్తుల సుజాత, బోడ సుజాత, మాడిశెట్టి కవిత, మాధవి, కానుగంటి పద్మ, శంకేసి రాధిక, షేర్ల అమరావతి, సత్యసాయి నగర్ నుంచి పి.రాజేశ్వరరావు, కెడల నరసయ్య, తరగాల రామదాసు, సాయిరాం, రాజు, యాకయ్య, మల్లారెడ్డి, పుప్పాల రవి, తరగాల శ్రీధర్, వివిధ డివిజన్ల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరై శ్రీరాముని అక్షింతలు, డబ్బు చప్పుల్లతో డీజే సౌండ్స్ తో వీధి వీధిన శ్రీరామ భక్తులకు శ్రీరాముని పూజిత అక్షింతలు వితరణ చేశారు.



# ఎస్సీఆర్ క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** దక్షిణ మధ్య రైల్వే ఇంజనీర్స్ అసోసియేషన్ (ఎస్సీఆర్ ఈఏ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్-2024ను సికింద్రబాద్ లోని రైల్ నిలయంలో సోమవారం జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఆశిష్కరించారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు జీఎంను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇతర అధికారులకు కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దీకొండ పద్మనాభం, జనరల్ సెక్రటరీ వై.లోకేశ్వర్, జేఆర్ శ్రీనివాసులు, బి.ఐలయ్య, ఎండీ బేగ్, సత్యనారాయణ, అమరేందర్, రవి, రమేష్, ముతిన్ తదితరులు పాల్గొన్నారు.
















